నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 26 అక్టోబర్ 2023 THURSDAY, OCTOBER 26, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




సదాశివపేటలో మాట్లాడుతున్న ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

కచ్చితంగా వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

- సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- గెలిచిన ఎమ్మెల్యే హైదరాబాద్‌కు పరిమితమై ప్రజలను పట్టించుకోలేదు
- సదాశివపేటలోని ముర్షద్ దర్గా మైదానంలో 10వేల మందితో ఆత్మీయ సమ్మేళనం
- గ్యాస్ రూ.300 నుంచి రూ.వెయ్యికి పెంచిన కేంద్ర ప్రభుత్వం
- మన ప్రభుత్వం వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్
- పదేండ్లలో చేసిన అభివృద్ధిని చూసి.. ప్రజలు ఏ ప్రభుత్వం కావాలో ఆలోచించాలి
- నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- సదాశివపేట, సంగారెడ్డి, ఎద్దుమైలారానికి చెందిన పలువురు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని,** సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారం సదాశివపేట, సంగారెడ్డి, ఎద్దుమైలారానికి చెందిన పలువురు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి హరీశ్‌రావు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా మనబిన్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరడం సంతోషంగా ఉన్నదన్నారు. ఐదేండ్లలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. నిత్యం ప్రజల్లో ఉండే బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రూ.300 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరలను ఏకంగా రూ.వెయ్యికి పెంచి పేద, బడుగు,బలహీన వర్గాలపై భారంమోపిందన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే రూ.400లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామన్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధి ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్నదని, మరోసారి అవకాశం ఇస్తే దేశంలోనే అభివృద్ధిలో ప్రథమస్థానంలో ఉంటామన్నారు.

మధ్యపేజీల్లో..

- సంగారెడ్డి/ సదాశివపేట, అక్టోబర్ 25



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డికి బీఫాం అందజేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా సునీతాలక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఫాం అందజేసిన సీఎం కేసీఆర్
- గెలిపించే బాధ్యత తీసుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

8



సదాశివపేటలోని ముర్షద్ దర్గా మైదానంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

## ప్రతి ఇంటా సంక్షేమం.. ప్రజల ముఖంలో సంతోషం

- బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి
- పండుగను తలపిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం
- డప్పుచప్పుళ్లతో ఆహ్వానం పలికిన గ్రామస్తులు
- బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- టేక్మాల్ మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం

2



టేక్మాల్ మండలం ఎల్లంపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అందోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

## సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలి

- బీఆర్‌ఎస్‌లో చేరిన శేకాపూర్, గడక్‌తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు



జహీరాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరుతున్న శేకాపూర్, గడక్‌తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు

8

## పటాన్‌చెరులో ఖాళీఅవుతున్న కాంగ్రెస్

- బీఆర్‌ఎస్‌లో చేరిన జిన్నారం కాంగ్రెస్ వైస్‌ఎంపీపీ, ఖాజీపల్లి ఎంపీటీసీ, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్
- గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానం
- గూడెం మహిపాల్‌రెడ్డి గెలుపునకు కృషి చేద్దాం
- శాసనమండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి
- చేసిన అభివృద్ధే గెలిపిస్తుందన్న మాజీఎమ్మెల్యే సత్యనారాయణ



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ